# గువ్వల నిర్బంధం

- వెల్దండలో అడ్డుకున్న పోలీసులు
- పోలీస్ స్టేషన్‌కు తరలింపు.. రెండు గంటలపాటు అక్కడే..
- వందలాదిగా బీఆర్ఎస్ శ్రేణుల రాక
- పీఎస్ ముందు బైఠాయింపు
- పోలీసులకు, కార్యకర్తల మధ్య తోపులాట
- హైదరాబాద్‌కు తరలింపు
- కాంగ్రెస్‌ది ఇంత అరాచకమా..?
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును హైదరాబాద్‌కు తరలిస్తున్న పోలీసులు, (ఇన్‌సెట్లో) పీఎస్‌లో గువ్వల దంపతులు

వెల్దండ, డిసెంబర్ 18 : అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం తన సతీమణితో కలిసి అ చ్చంపేట నియోజకవర్గం లింగాల మం డలం అంబటిపల్లి గ్రామంలో ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమానికి బయలుదేరారు. బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పెట్టడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాగైనా అడ్డుకోవాలని హాజీపూర్ చౌరస్తాలో సమావేశమయ్యారు. అప్రమత్తమైన పోలీసులు వెల్దండలో వాహనాన్ని అడ్డుకొని గువ్వల బాలరాజు దంపతులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో రెం డు గంటల పాటు ఇద్దరిని నిర్బంధించారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కా ర్యకర్తలు, గువ్వల అభిమానులు వందలాదిగా వెల్దండ పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. తమ నాయకుడిని పోలీసులు ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని డిమాండ్ చే స్తూ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. దైవ కార్యానికి వెళ్తున్న ప్రజా నాయకుడిని అడ్డుకోవడం ఏమిట ని నిలదీశారు. ప్రజాసామ్యంలో ఇంత అరాచకం ఏమిటని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు న్న బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసేందుకు పోలీసు లు వాహనాలు తీసుకువచ్చి వారిని ఈడ్చుకెళ్లే క్రమంలో పోలీసు లు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్యతోపులాట జరిగింది.

### అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పట్టుమని పదిరోజులు కాకముందే అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. పోలీ స్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గువ్వల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. దైవ కార్యానికి వెళ్లే మమ్మల్ని పోలీసులచే అడ్డగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎం నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్‌లో పెట్టుకోలేని సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పాలన ఎలా సాగిస్తాడని ప్రశ్నించారు. ప్రజాసామ్యబద్ధంగా పాలన సాగించే ఆలోచన ఉంటే సీఎం రాష్ట్ర వ్యాప్తంగా దాడులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే ఆగడాలను కొనసాగిస్తే ప్రజల మద్దతుతో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసామ్యబద్ధంగా ముందుకు వెళ్తామన్నా రు. ప్రజానాయకులను నిర్బందించి పాలన సాగించాలనుకోవడం ప్రజాసామ్య విరుద్ధమన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేంది లేదన్నారు. ఎక్కడికక్కడ మీ ఆగడాలను అ రికడతామని హెచ్చరించారు. అనంతరం గువ్వల బాలరాజు దంపతులను హైదరాబాద్‌కు తరలించేందుకు పోలీసులు పోలీస్‌స్టేషన్ బయటకు తీసుకరాగా కార్యకర్త లు అడ్డుకున్నారు. మరోసారి పోలీసుల కు కార్యకర్తలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కాగా కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి కల్పించుకొని గువ్వలను పోలీస్ వా హనంలో హైదరాబాద్‌కు తరలించారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## ఉద్యమస్ఫూర్తితో ముందుకెళ్తాం..

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, డిసెంబర్ 18 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆల ఇంట్లో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ కార్యకర్తలకు మనోధైర్యం కల్పించేందుకు అందరూ కలిసి కట్టుగా ఉండాలని, ఎమ్మెల్యే పదవి మనవద్ద లేదని ఎవరూ అధైర్య పడొద్దన్నారు. నియోజవర్గంలో అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్లు, 85 శాతం సర్పంచులు బీఆర్ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. రేపు జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరిగి మన ప్రతిష్టను మనం కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఇందుకు నా వంతు సహకారం వందశాతం ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయిలో దేవరకద్ర ఓడిపోదని పెద్ద నాయకులు సైతం అనుకున్నారు. రాష్ట్రస్థాయిలో మన(దేవరకద్ర) ఓటమిని చర్చించుకునేలా చేసింది భూత్పూర్ మండలమే అన్నారు. ఎప్పుడూ పదవులు శాశ్వతం కాదు. ఉద్యమస్ఫూర్తితో కార్యకర్తలంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఏ కార్యకర్తకు ఏ చిన్న సమస్య వచ్చినా అందరు వెంటనే స్పందించి నాకు తెల్పాలని, కార్యకర్తలను పట్టించుకునేందుకు ఈ ఓటమిని ఒక అవకాశంగా భావిస్తున్నాని చెప్పారు. ముందు, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి న హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమవుతుంది, దీన్ని ప్రతి కార్యర్త ప్రతిఘటించాలని చెప్పారు. దళితబంధుకు సంబంధించి నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక ప్రక్రియ చేశామని, గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల లబ్ధిదాల ఎంపిక కూడా పూర్తి చేశామని అన్నారు. వీటి విషయంలో ఏ మాత్రం అన్యాయం చేసినా ఆం దోళనలు చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మనెమోని సత్యనారాయణ, కాటం ప్రదీప్‌గౌడ్, నర్సింహాగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, గోప్లాపూర్ సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, సాయిలు, బోరింగ్ నర్సిములు పాల్గొన్నారు.

## జాతీయ పార్టీలు ఏకమయ్యాయి

- ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఇబ్బ ందులు
- ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఆటో డ్రైవర్ల సమస్యలపై మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కలిసి పనిచేశాయని, సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం హన్వాడ మండలం బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారంటీలు ఇస్తామని సాధ్యంకాని హామీలు ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే గ్రామాల్లో కరెంటులేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరలోనే ప్రభుత్వం పనితీరు ప్రజలకు పూర్తిగా తెలుస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు చేసే బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని, ఏ సమస్య వచ్చినా వారికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో మనం పదేండ్లు అధికారంలో ఉన్నా ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. పార్టీ నాయకులు గ్రామస్థాయి నుంచి పార్టీ పటిష్టతకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

### ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ పథకాన్ని ప్రారంభించడంతో ఆటో డ్రైవర్లు దిక్కుతోచని స్థితిలోకి నెట్టబడ్డారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని అందరూ ఆహ్వానించవలసిందేనని, ఈ పథకం ద్వారా ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకునే చర్యలు చేపట్టలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ ఉన్న ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.24 వేలతోపాటు, బ్యాంక్ ద్వారా రుణాలు పొంది ఆటోలు తీసుకున్న వారి రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే మార్గం చూపించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆటోలను ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగించుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎవరూ ఆందోళనకు గురికావద్దన్నారు. కొంతమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, మీరు మనోధైర్యం కోల్పోవద్దని మీ సమస్యల పరిష్కారానికి మీ వెంట మేముంటామని భరోసా ఇచ్చారు. తమ హయాంలో మహబూబ్‌నగర్ పట్టణంలో సిటీ బస్సులు ఏర్పాటు చేస్తే సిటీ బస్సుల వల్ల ఉపాధి కోల్పోవలసి వస్తుందని ఆటో డ్రైవర్లు తమతో ఆవేదన వ్యక్తం చేస్తే వెంటనే సిటీ బస్సులను గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగించామని గుర్తు చేశారు. ఓలో క్యాబ్ లాంటి సంస్థలను మహబూబ్‌నగర్‌లో అడుగుపెట్టనివ్వలేదని వారికి వివరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, హన్వాడ ఎంపీపీ బాలరాజు, వైస్ ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ విజయ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణకర్‌గౌడ్, నాయకులు లక్ష్మయ్య, బాలయ్య, వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, నరేందర్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆలయంలో రామలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా తెలంగాణ మాల మహానా డు ఆధ్వర్యంలో చలో బీమా కోరేగావ్ సంబంధించిన శౌర్యదివాస్ పోస్టర్‌ను మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈకేవైసీ కోసం గుమిగూడిన వినియోగదారులు

## ఈకేవైసీకో సం ఇక్కట్లు..

- గ్యాస్ ఏజెన్సీ, మీ సేవ కేంద్రాల వద్ద బారులు దీరుతున్న జనం
- తొందరేమీలేదని చెబుతున్నా వినిపించుకోని ప్రజానీకం

జడ్చర్లటౌన్, డిసెంబర్18 : తెల్లవారిందంటే చాలు జడ్చర్ల పట్టణంలో రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డుల అప్‌డేట్, బ్యాంకులకు సంబంధించి విషయాల్లో ఈకేవైసీ చేయించుకునేందుకు ప్రజలు బారులు తీరుతున్నారు. అదే విధంగా గ్యాస్ సిలిండర్ల వినియోగదారులు ఈకేవైసీ కోసం క్యూ కడుతున్నారు. చంటిపిల్లలతో మహిళలు, వృద్ధులు క్యూలైన్‌లో నిల్చొని ఈకేవైసీ కోసం పడిగాపులు గాస్తున్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ కోసం పెద్ద సంఖ్యలో క్యూలో నిలబడడం కనిపించింది. అలాగే ఆధార్ సెంటర్లు, బ్యాంకుల ఏజెన్సీల వద్ద ప్రజలు ఈకేవైసీ కోసం గంటల తరబడిగా క్యూలో నిల్చొని నిరీక్షిస్తున్నారు. ఈకేవైసీ లింకులతో జిరాక్స్ సెంటర్లు, మీసేవ కేంద్రాల్లో సందడి నెలకొంది. ఈకేవైసీ చేయించకపోతే ప్రభుత్వ పథకాలు అందవేమోనన్న అనుమానంతో ప్రజలు గత కొన్నిరోజులుగా ఈకేవైసీ కోసం అవస్థలు పడుతున్నారు. పట్టణ ప్రజలతోపాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఈకేవైసీ కోసం పట్టణానికి తరలివస్తున్నారు. ఒక్కసారిగా ఈకేవైసీ కోసం ప్రజలు సెంటర్ల వద్దకు తరలిరావడంతో నిర్వాహకులు సైతం ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల టోకెన్ల విధానాన్ని ప్రవేశపెట్టి ఈకేవైసీ చేస్తున్నారు. ఈకేవైసీ కోసం ఎలాంటి గడువు లేదని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నా ప్రజలు వినిపించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈకేవైసీపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది.

## సాగు నీటిని విడుదల చేయాలని రైతుల ధర్నా



పెబ్బేరులో ఆందోళ న చేస్తున్న రైతులు

పెబ్బేరు, డిసెంబర్ 18 : జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాల్వ పరిధిలోని పెబ్బేరు మండలంలో సాగు చేస్తున్న పంటలకు నీరందక రైతన్నలు రోడ్డెక్కారు. సోమవారం స్థానిక ఎస్ఈ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా చేపట్టారు. మండలంలోని డీ19 కాల్వ కింద పెంచికలపాడు, జనుంపల్లి, మునగమాన్‌దిన్నె, సూగూరు, కొత్తసూగూరు గ్రామాల రైతులు సుమారు 2 వేల ఎకరాల్లో మిరప పంటను సాగు చేశారు. ప్రస్తుతం పంట చేతికొస్తున్న దశలో అధికారులు గత వారం రోజులుగా నీటి స రఫరాను నిలిపివేశారు. వారబందీ ప్రకారం ఫిబ్రవరి 15 వరకు జూరాల నీరు వదలాల్సి ఉంది. రైతుల ఆందోళనకు స్థానిక జెడ్పీటీసీ పెద్దింటి పద్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు, సర్పంచులు గోవిందునాయుడు, రాజవర్ధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఈ సత్యశీలారెడ్డికి వినతిపత్రం సమర్పించగా నీటిని వ దులుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.